మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :211 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 29-12-2024 పేజీలు :4 వెల : 2రూ


## తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్..




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది. ధరణి పోర్టల్ బాధ్యతలు చూస్తున్న టెర్రాసిస్ గడువు డిసెంబర్ 31 వ తేదీతో ముగిసిపోనుండగా ధరణి పోర్టల్‌కు కాలం చెల్లిపోనుంది. దీంతో భూభారతి పోర్టల్ ను నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ పూర్తి స్థాయిలో నిర్వహించనుంది. ధరణి పోర్టల్ పూర్తి వివరాలను %చీ×జ%కి టెర్రాసిస్ బదిలీ చేయనుంది. ఈ తతంగం పూర్తి కాగానే భూ రికార్డులపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ యాక్షన్ ప్లాన్ రెడీ చేసింది. దీంతో రెవెన్యూ శాఖ అధికారుల్లో గుబులు మొదలైంది.ధరణి పోర్టల్ వేదికగా నిషేధిత జాబితాలో ఉన్న భూముల్లో అక్రమ లావాదేవీలు జరిగాయని ప్రభుత్వం భావిస్తోంది. రాత్రికిరాత్రి నిషేధిత జాబితాను అన్‌లాక్ చేసి వారికి కావాల్సిన సర్వే నంబర్‌ను తొలగించి మళ్లీ ఆ జాబితాను లాక్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ నేపథ్యంలో నిషేధిత జాబితా భూములే టార్గెట్‌గా ఈ ఆడిటింగ్ జరగొచ్చనే చర్చ రెవెన్యూ వర్గాల్లో జరుగుతోంది. ఇప్పటికే రాత్రికి రాత్రే వందల ఎకరాలు కొల్లగొట్టారని స్పష్టం చేశారు ప్రభుత్వ పెద్దలు. దీంతో అర్ధరాత్రి వేళ ఎవరు లాగిన్ అయ్యారు? ఏ సర్వర్ నుంచి ఏ ఐపీ అడ్రస్ లావాదేవీలు చేశారు. ఏ సర్వే నెంబర్ నిషేధిత జాబితా నుంచి తొలగించారు? అనే అంశాలపై ప్రభుత్వం ఫోకస్ చేయనుంది. ఫోరెన్సిక్ ఆడిట్‌లో ధరణి లావాదేవీలు ట్రాన్సాక్షన్ హిస్టరీ ద్వారా కీలక విషయాలు వెల్లడి కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. సుమారు 2 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యినట్టు ఇటీవల వెల్లడించారు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క. నిషేధిత జాబితా భూములు రాత్రికి రాత్రే ఓ పెద్ద మనిషి సమక్షంలో డీల్ జరిగిందంటూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇప్పుడీ ఫోరెన్సిక్ ఆడిటింగ్ పై ఆసక్తి నెలకొంది. ఒక్క హైదరాబాద్ పరిధిలో సుమారు 15వేల ఎకరాలు హాం ఫట్ అయినట్టు గవర్నమెంట్ పెద్దల మాట. 2014 నుంచి రికార్డులు పరిశీలించి ధరణి పోర్టల్ లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ చేయిస్తోంది. ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత విచారణ కమిటీ వేసి దోషులను తేల్చే ప్రక్రియను స్పీడప్ చేయనున్నారు. దీంతో అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్రతోపాటు రెవెన్యూ కీలక అధికారుల గుట్టు బయటపడనుంది. అయితే ఎవరెవరి బాగోతాలు బయటపడుతాయంటూ రెవెన్యూ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది.

## అనుమతులు ఉన్నా.. లేకున్నా వాటి జోలికి వెళ్లం..



**నమస్తే హైదరాబాద్ :** అనుమతులు ఉన్నా.. లేకున్నా.. నివాస గృహాల జోలికి హైడ్రా వెళ్లదు.. ఇకపై ఆక్రమణలు చేస్తే మాత్రం హైడ్రా కఠినంగా వ్యవహరిస్తుంది.. అంటూ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు. హైడ్రా ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 8చెరువులు, 12 పార్కులను హైడ్రా కాపాడిందని.. రంగనాథ్ పేర్కొన్నారు. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌పై ప్రజలకు అవగాహన కల్పించామని రంగనాథ్ పేర్కొన్నారు. ఇకపై ఆక్రమణలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. శనివారం మీడియాతో మాట్లాడిన రంగనాథ్.. హైడ్రా ఓవరాల్ ప్రోగ్రెస్‌పై స్పందించారు..సాంకేతిక పరిజ్ఞానంతో చెరువులకు సరిహద్దులు, బఫర్‌జోన్‌లు నిర్ణయిస్తున్నట్లు పేర్కొన్నారు.. ఎన్‌ఆర్‌ఎస్‌ఈతో సమన్వయం చేసుకొని శాటిలైట్ చిత్రాలు సేకరిస్తున్నామన్నారు. అలాగే.. చెరువులకు సంబంధించి 2000 నుంచి 2024 వరకు ఉన్న చిత్రాలు సేకరిస్తున్నామని.. వివరించారు.. ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి పారదర్శకంగా, శాస్త్రీయంగా మార్కింగ్ చేయబోతున్నామన్నారు. నాలాలకు సంబంధించి కూడా కిర్లోస్కర్‌తో సమన్వయం చేసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటివరకు హైడ్రాకు 5800 ఫిర్యాదులు వచ్చినట్లు రంగనాథ్ తెలిపారు. మున్సిపాలిటీల్లో అనధికార నిర్మాణాలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.

## కవిత తెగ హడావుడి చేస్తున్నారు.. మీ నాయకత్వం వారికి అవసరమా

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 28: బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెగ హడావిడి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీలతో అసలు కవితకు ఏం సంబంధమని ప్రశ్నించారు. బీసీలపైన ముసలి కన్నీరు, కపట ప్రేమ కవిత చూపిస్తోందని మండిపడ్డారు. బీసీల గురించి ఆమె పోరాడాల్సిన అవసరం ఏముందని అడిగారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి బీసీలకు ఉందని.. బీసీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. “కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బీసీల సమస్యలను పరిష్కరించుకొనే కర్మ మాకు పట్టలేదు” అంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి ఏనాడైనా కవిత మాట్లాడారా? అని నిలదీశారు. దేశానికి కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ధ్యేయంగా కులగణన జరిగిందన్నారు. రాహుల్ గాంధీ సూచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని తెలిపారు.




## ఆ బిల్లులు విడుదల చేయాలి..



**నమస్తే హైదరాబాద్ :** సిద్దిపేట జిల్లా: మెస్ చార్జీలు విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 నెలల మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ మాటలు కోటలు దాటుతున్నావి.. చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పిన మాటలకే దిక్కు లేదు..మెస్ చార్జీలు ఇంకా ఎందుకు పెంచడంలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను రేవంత్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలో విలువ లేదన్నారు. ముఖ్యమంత్రి మాటలు ఉత్తుత్తి మాటలని.. అమలు కావడం లేదని హరీష్‌రావు విమర్శించారు.

## ఆప్'కు షాక్... మహిళా సమ్మాన్ యోజన రిజిస్ట్రేషన్లపై ఎల్జీ కొరడా



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందస్తు పథకాల ప్రకటన, రిజిస్ట్రేషన్లతో దూసుకు వెళ్తున్న ఆప్ ఆద్మీ పార్టీ కి గట్టి దెబ్బ తగిలింది. ‘మహిళా సమ్మాన్ యోజన’ పేరుతో రిజిస్ట్రేషన్లు చేస్తున్న వ్యక్తులపై లీగల్ చర్యలు తీసుకోవాలని లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా శనివారంనాడు ఆదేశించారు. కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీస్ కమిషనర్‌కు లెఫ్టినెంట్ గవర్నర్ ఈ తాజా ఆదేశాలు ఇచ్చారు. క్యాంపులు పెట్టి మరీ పథకాల పేరుతో రిజిస్ట్రేషన్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎల్జీ ఆ ఆదేశాల్లో స్పష్టం చేశారు. మహిళా సమ్మాన్ స్కీమ్ పేరుతో ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ మహిళలను తప్పుదారి పట్టిస్తూ అవకతవకలకు పాల్పడుతున్నట్టు సందీప్ దీక్షిత్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు గత గురువారంనాడు ఫిర్యాదు చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి, ఆప్ సుప్రీం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో మహిళా సమ్మాజన్ యోజన నడుస్తోందని చెబుతుండటం అసలు విషయం కాదనీ, ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత మళ్లీ అధికారంలోకి రాగానే ఈ పథకం కింద ఆర్థిక సాయాన్ని రూ.2,100కు పెంచుతామని కేజ్రీవాల్ ఇటీవల ప్రకటించారని దీక్షిత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా సమ్మాన్ యోజన్‌ను ప్రభుత్వం నోటిఫై చేయలేదని, అలాంటి స్కీమ్ ఏదీ లేదని ఢిల్లీ మహిళా, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఇటీవల పేర్కొన్న విషయాన్ని దీక్షిత ఎల్జీ దృష్టికి తెచ్చారు. దీంతో ఆప్ ‘ఫ్రాడ్’కు పాల్పడుతోందనే విషయం స్పష్టమవుతోందని, వాళ్లు ఇంటింటికి వెళ్లి మహిళల సంతకాలు కూడా తీసుకుంటున్నారని తన ఫిర్యాదులో దీక్షిత్ పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని ఎల్జీని ఆయన కోరారు. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ డిసెంబర్ 22న ‘ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన’, ‘సంజీవని యోజన’ పథకాల రిజిస్ట్రేషన్‌ను ప్రకటించారు. ప్రజలు ఎక్కడకూ వెళ్లనక్కర లేదని, తమ టీమ్‌లే ఇంటింటికి వెళ్లి మహిళల రిజిస్ట్రేషన్‌కు సహకరించి, కార్డులు ఇస్తాయని చెప్పారు. తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే పథకాలను అమలు చేస్తామని చెప్పారు. ఢిల్లీలోని మహిళలకు నెలవారీ రూ.2,100 ఆర్థిక సాయం అందించేందుకు ‘మహిళా సమ్మాన్ యోజన’ పథకం ఉద్దేశించగా, 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటజన్లకు ఉచిత వైద్య చికిత్స అందించేందుకు ‘సంజీవని యోజన’ ఉద్దేశించారు.

## కేటీఆర్‌కు ఈడీ నోటీసులు..!

**నమస్తే హైదరాబాద్ :** ఫార్ములా ఈ-రేసు కేసు విచారణలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, ఏసీబీ దూకుడు పెంచింది. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుకు(%ఖు=%) ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 7న విచారణకు హాజరు కావాలని పేర్కొంది. కేటీఆర్‌తోపాటు అప్పటి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. అరవింద్ కుమార్ జనవరి 2న, బీఎల్ఎన్ రెడ్డి జనవరి 3న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ కేసు కింద ఈడీ విచారణ జరుపుతోంది.మరోవైపు ఫార్ములా ఈ రేసుపై విచారణలో ఏసీబీ దూకుడు ప్రదర్శిస్తోంది. ఫార్ములా -ఈపై విచారణ రాజకీయ కక్షసాధింపు అనడం అర్థరహితమంటోంది %ూజదీ%. కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ ఖజానా

2లో

# కేటీఆర్‌కు ఈడీ నోటీసులు..!

దుర్వినియోగం అయిందని ఇందులో వివరించింది. ఏకపక్ష నిర్ణయం తీసుకొని చెల్లింపులు జరిగాయని కోర్టు దృష్టికి తెచ్చింది ఏసీబీ. ప్రభుత్వ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి 54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని ఆరోపణలతో కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే..! రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుంగా ఏకపక్ష నిర్ణయం తీసుకుని చెల్లింపులు జరిగాయని కేసులో పేర్కొన్నారు. దీని వల్ల %ఎవీణూ%పై అదనంగా 8 కోట్ల రూపాయల భారం పడిందని కోర్టుకు తెలిపింది ఏసీబీ. రెండో సెషన్‌కి సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా.. ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండానే అగ్రిమెంట్ చేసుకున్నారని ఏసీబీ ఆరోపించింది. మొదటి అగ్రిమెంట్‌లో ప్రభుత్వం కేవలం ట్రాక్ నిర్మాణంతో పాటు ఏర్పాట్లు చేసేలా ఉంది. ఇక రెండో సెషన్ అగ్రిమెంట్‌లో ఏర్పాట్లతో పాటు స్పాన్సర్ అమౌంట్ కూడా %ఎవీణూ% చెల్లించే విధంగా ఒప్పందం కుదిరింది. ఇది జరిగి ఉంటే ప్రభుత్వంపై మరో 600 కోట్ల రూపాయల భారం పడి ఉండేదని %ూజదీ% వేసిన కౌంటర్ పిటిషన్‌లో వివరించింది.ఇక అంతకుముందు ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిగింది. అయితే కౌంటర్ దాఖలుకు ప్రభుత్వం సమయం కోరింది. దీంతో తదుపరి విచారణను వాయిదావేసింది హైకోర్టు. అప్పటి వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని ఆదేశాలు జారీచేసింది. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏ1గా ఉన్నారు కేటీఆర్.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన క్లాస్మేట్స్



ధర్మసాగర్ డిసెంబర్ 28 నమస్తే హైదరాబాద్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ పేంటు ఇటీవలే మరణించడంతో వారి కుమారుడైన మహమ్మద్ అబ్దుల్ పాషాను కలిసిన స్నేహితులు వారిని ప్రమర్శించి ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు అనంతరం 2007-2008 టెన్త్ బ్యాచ్ స్నేహితులు అందరూ కలిసి 25వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కొంగంటి రంజిత్ మీరాల రామకృష్ణ గడ్డం లావణ్య హవేలి స్వాతి అనూష శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్లు.?



హైదరాబాద్‌లో ఇటీవల సోషల్ మీడియాలో 'ట్రాఫిక్ చలాన్ల పై భారీ డిస్కౌంట్' అనే పేరు మీద ఒక వార్త వైరల్ అవుతోంది. ఈ ఫేక్ వార్త ప్రకారం, ట్రాఫిక్ చలాన్లు క్లియర్ చేయడానికి తెలంగాణ పోలీసులు ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్ అందిస్తున్నట్లు వైరల్ చేస్తున్నారు. దీనిపై హైదరాబాద్ పోలీసులు క్లారిటీ ఇచ్చారు. ఇది పూర్తిగా ఫేక్ వార్తగా తేల్చేసారు. గతంలో ఈ తరహాలో డిస్కౌంట్‌లు పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఈసారి మాత్రం వాహనదారులకు హైదరాబాద్ పోలీసులు షాక్ ఇచ్చారు. ఈసారి వైరల్ అవుతున్న వార్తలో ఎలాంటి నిజం లేదని క్లారిటీ ఇచ్చారు.ఆఫర్ డిసెంబర్ 26 నుంచి జనవరి 10 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని ఫేక్ వార్తను క్రియేట్ చేసారు. ఈ వార్తను చూసి చాలామంది ఈ ఆఫర్ నిజమని అనుకుని, చలాన్లు క్లియర్ చేసేందుకు ప్రయత్నించారు. కానీ తెలంగాణ పోలీస్ విభాగం దీనిపై స్పష్టతనిచ్చింది. ఈ విషయం పై పోలీసులు క్లారిటీ ఇచ్చేసారు. చలాన్లపై డిస్కౌంట్ గురించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదని పోలీసులు స్పష్టం చేసారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న డిస్కౌంట్ ఆఫర్ పూర్తిగా తప్పుడు సమాచారం. ఈ తరహా సమాచారం నమ్మకూడదు. అలాగే ఎవరైనా ఈ తరహా ఫేక్ వార్తలు షేర్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీ ట్రాఫిక్ చలాన్లను క్లియర్ చేయడానికై అధికారిక వెబ్‌సైట్ అయిన %వఎ్టుశ్రీశ్రీఖఅ్‌.ంజూశీశ్రీఱఎవ.స్త్రశీజ.ఱఅ% ను మాత్రమే ఉపయోగించండి. ఈ విధమైన తప్పుడు సమాచారాన్ని నమ్మి, మీకు లాభం కలిగిందని భావించవద్దని పోలీసులు హెచ్చరించారు. ఈ ఫేక్ వార్తలో పోలీస్ లోగో, అధికారిక స్టాంపులు వంటి వాటిని ఉపయోగించి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశారు. '%ఖీూఖజు%' అని %ువశ్రీఖఅస్త్రుఱు ్ఞవ ూాశీ-శ్రీఱఎవ% స్పష్టంగా వాటిపై ముద్రించినట్లు ఉన్నా, ఇప్పటికీ ఇది చాలామందిని కన్ఫ్యూజ్ చేస్తోందని తెలంగాణ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పీజేఆర్ కు ఘనంగా నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణులు


నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : పేద ప్రజల నాయకుడు పీజేఆర్ అని మాజీ సీఎల్పీ లీడర్ దివంగత పి.జనార్దన్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకుని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాంలోని ఆయన విగ్రహానికి ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ లు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీజేఆర్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా ఎదగడానికి ముఖ్య నాయకులు పీజేఆర్ ముఖ్యపాత్ర పోషించారని,తెలంగాణ కోసం మరి ముఖ్యంగా అప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంలో భాగమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి వారు చేసిన కృషిని/సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు టీ.కృష్ణ,టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డి,ఊరిటీ వెంకట్ రావు,శేఖర్ ముదిరాజ్,కట్ల శేఖర్ రెడ్డి,గఫర్,నర్సింహ గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి,కాటికే రాజు,సౌందర్య రాజన్,దర్శన్,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నాగేష్ నాయక్,అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మారెళ్ల శ్రీనివాస్,సంగారెడ్డి,రాజు ముదిరాజ్, చిన్న,మురళి,



ప్రవీణ్,సుధాకర్, కృష్ణ,యలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్ గౌడ్,రామచందర్ గౌడ్,కార్తీక్ గౌడ్,లక్ష్మణ్,రూబిన్, మహేష్,గోపాల్ గౌడ్,యాదయ్య,వెంకట్ రెడ్డి,కంది చిన్న,ప్రవీణ్,రాజు, బుజేందర్, కన్నా, ఇస్మాయిల్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయి కిషోర్, నందు,సురేష్, నవీన్,సత్యరాజ్, అశోక్,నర్సింహ,వినోద్,సింహాచలం,శ్రీనివాస్ ముదిరాజ,కృష్ణ రెడ్డి,శశిధర్, శేఖర్, ప్రదీప్,చారి,సాయి,శంకర్ గౌడ్,జావీద్,భరత్ మహిళలు పార్వతి,ఎం.జయ,స్వాతి రెడ్డి,విజయలక్ష్మి,శాంత,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

## - స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతానికి వాటా పెంచిన తర్వాతనే ఎన్నికలను నిర్వహించాలి.



హనుమకొండ, డిసెంబర్ 28 (నమస్తే హైదరాబాద్) గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలు అమలుపరచాలని ఈరోజు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అధ్యక్షత వహించగా సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, బుర్ర నరేందర్, శ్రీనాథ్ పూలమాలలు వేసి దీక్ష ప్రారంభించారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం బుట్టి శ్యామ్ యాదవ్, వడ్లకొండ వేణు గోపాల్, బీసీ ఉద్యోగుల సంఘం సందె మల్లయ్య, బీసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షులు ఎదునూరి రాజమౌళి, బి ఆర్ ఎస్ నాయకురాలు పుస్పిత లయా, గౌడ సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ నాయకులు మాట్లాడుతూ బీసీలం సంఘటితంగా ఉండి పోరాటం చేస్తామని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతానికి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఉద్యమాలను విస్తృత పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదనా రాజు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, రాష్ట్ర కార్యదర్శి బోయిని సంపత్ ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఖ్యాతం మహేందర్, ములుగు జిల్లా అధ్యక్షులు ఊరకొండ మురళి గౌడ్, హనుమకొండ డివిజన్ అధ్యక్షులు మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అన్నా యూనివర్సిటీ ఘటనపై మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు..

చెన్నై అన్నా యూనివర్సిటీలో 19 ఏళ్ల ఇంజనీరింగ్ విద్యార్థిని గ్యాంగ్ రేప్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సీరియస్ అయ్యింది. ఈ ఘటనపై సిట్‌తో దర్యాప్తు జరిపించాలని ఆదేశించింది. ముగ్గురు మహిళా ఐపీఎస్‌లతో సిట్‌ను ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎఫ్ఐఆర్ లీక్ కావడంపై మద్రాస్ హైకోర్టు మండిపడింది. సీక్రెట్‌గా ఉండాల్సిన ఎఫ్ఐఆర్ 14 మందికి ఎలా చేరిందని న్యాయస్థానం పోలీసులను ప్రశ్నించింది. బాధితురాలికి, ఆమె కుటుంబ సభ్యులకు వెంటనే రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.. బాధితురాలి కుటుంబానికి తక్షణసాయంగా రూ. 25 లక్షలు చెల్లించాలని మద్రాస్ హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.కాగా.. డిసెంబర్ 25వ తేదీన అన్నాయూనివర్సిటీలో దారుణం జరిగింది. తన స్నేహితుడితో ఉన్న ఇంజనీరింగ్ స్టూడెంట్‌పై బిర్యాని వ్యాపారి క్యాంపస్‌లో అత్యాచారం చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ తీరుపై విపక్షాలు మండిపడుతున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని బీజేపీ ఆరోపిస్తోంది. డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు చెప్పులు వేసుకోనని శపథం చేశారు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై. అంతేకాకుండా తనను తాను కొరడా దెబ్బలు కొట్టుకొని వినూత్నరీతిలో ఆయన నిరసన తెలిపారు.విద్యార్థినిపై జరిగిన లైంగికదాడి కేసులో పోలీసులు ఒక నిందితుడిని అరెస్టు చేశారు. అతడు కోట్టూరుకు చెందిన జ్ఞానశేఖరన్‌గా గుర్తించారు. ఆ వ్యక్తిని విచారించగా నేరాన్ని అంగీకరించినట్టు తెలుస్తోంది. అలాగే, పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు.

కాగా.. ఈ ఘటన అనంతరం యూనివర్శిటీ ప్రాంగణంలో విద్యార్థినీ విద్యార్థులకు భద్రత కల్పించేందుకు చెన్నై నగర పోలీసు ఉన్నతాధికారులు, యూనివర్సిటీ భద్రతా అధికారులు కలిసి చర్చించి యూనివర్శిటీ క్యాంపస్?లో భద్రత కట్టుదిట్టం చేశారు.

కాగా.. యువతిపై అత్యాచారాన్ని ఖండిస్తూ పలు సంఘాల నేతలు యూనివర్సిటీ గేటు ముందు ఆందోళన చేపట్టారు.

# పీఎం కిసాన్ 19వ విడత వచ్చేది ఎప్పుడో తెలుసా..?

రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రధాన మంత్రి పీఎం కిసాన్ స్కీమ్‌ను తీసుకువచ్చారు. దీనిని ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.6 వేల చొప్పున రైతులకు అందిస్తోంది కేంద్రం. ఈ డబ్బులు ఒకే సారి కాకుండా ఏడాదిలో మూడు విడతల్లో రైతుల ఖాతాలో జమ చేస్తోంది. ఈ సందర్భంలో పథకం 18వ విడత 5 అక్టోబర్ 2024న అందించగా, ఇప్పుడు 19వ విడత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. దీంతో తదుపరి టర్మ్ ఫిబ్రవరి మొదటి వారంలో వచ్చే అవకాశం కనిపిస్తోంది.పథకం అధికారిక వెబ్‌సైట్ %జూఎఎఱయిఖఅ.స్త్రశీజ.ఱఅ%కి వెళ్లండి.

కొత్త రైతు నమోదు చేసుకునే ఆప్షన్‌పై క్లిక్ చేయండి.

అక్కడ అడిగిన వివరాలను పూరించండి. బ్యాంక్ ఖాతాకు సంబంధించిన సమాచారాన్ని కూడా అందించండి.

తర్వాత మీ మొబైల్ నంబర్‌కు %ూుూ% వస్తుంది. దానిని ఎంటర్ చేసి సబ్మిట్ చేయండి.

మొబైల్ నంబర్‌ను ఎలా లింక్ చేయాలి?

పీఎం కిసాన్ స్కీమ్‌లో పలువురు రైతులు మొబైల్ నంబర్‌ను లింక్ చేయకపోవడంతో డబ్బులు ఆగిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఈ పథకంలో వారు తమ సెల్ ఫోన్ నంబర్‌ను లింక్ చేయడం తప్పనిసరి. మీరు ఇంట్లోనే ఉండి మీ మొబైల్ నంబర్‌ను నమోదు చేసుకోవచ్చు.

# ఢిల్లీలో అంత్యక్రియలు నిర్వహించని ముగ్గురు ప్రధానమంత్రులు ఎవరో తెలుసా?

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు యావత్ దేశం అంతిమ వీడ్కోలు పలుకుతున్న సందర్భం ఇది. యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్ అనీ, మౌనముని అని ముద్రపడిన మన్మోహన్ చేసిన సేవలను ఆసేతుహిమాచలం గుర్తుచేసుకుంటోంది. వినమ్రత ఉండటమేకాకుండా, వివాదాలకు దూరంగా ఉ ఒడటం మన్మోహన్ ప్రత్యేకత. ఈ విలక్షణ వ్యక్తిత్వమే ఆయనను శిఖరాలకు చేర్చింది. అయితే, ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు, స్మారక పన్యాసాలకు సంబంధించి రాజకీయాలు వేడెక్కాయి. మన్మోహన్ అంత్యక్రియల్లో కేంద్ర ప్రభుత్వం సంప్రదాయం పాటించలేదని కాంగ్రెస్ చెబుతోంది. మన్మోహన్ అంత్యక్రియలకు, స్మారకం ఏర్పాటుకు స్థలం ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీంతో మన్మోహన్ మెమోరియల్ ఏర్పాటు చేస్తామని ఆయన కుటుంబ సభ్యులకు, కాంగ్రెస్ నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే, దేశ రాజకీయాల్లో ఓ ప్రధానమంత్రి అంత్యక్రియలు ముఖ్యాంశాలు కావడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా ముగ్గురు ప్రధానమంత్రులు ఉన్నారు. వారి అంత్యక్రియలు ఢిల్లీ వెలుపల జరిగాయి. వీరిలో ఇద్దరికి స్మారకం నిర్మించేందుకు స్థలం కూడా ఇవ్వలేదు.

అగ్రస్థానంలో అపర పీవీ నరసింహారావు

1991 నుండి 1996 వరకు భారత ప్రధానిగా పనిచేసిన తెలంగాణ బిడ్డ పాములపర్తి వెంకట నరసింహారావు డిసెంబర్ 2004లో మరణించారు. ఆ సమయంలో ఢిల్లీలో మన్మోహన్ సింగ్ కొత్త ప్రభుత్వం ఏర్పడింది. నరసింహారావు కుటుంబ సభ్యులు ఢిల్లీలోనే ఆయన అంత్యక్రియలు నిర్వహించాలని భావించారు. అయితే కాంగ్రెస్‌తో సంబంధం ఉన్న సీనియర్ నాయకులు ఆయన అంత్యక్రియలను ఢిల్లీలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరుకున్నారు. దీనిపై ఢిల్లీలో తీవ్ర గందరగోళం నెలకొంది. చివరికి హైదరాబాద్‌లోనే ఆయనకు తుది సంస్కారాలు నిర్వహించారు.

డిసెంబర్ 24, 2004 న, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను పీవీ నరసింహారావు కుమారుడిని అంత్యక్రియల గురించి అడిగారు. అందుకు ఆయన కుమారుడు తన తండ్రి ప్రధానమంత్రి అయ్యారని, కుటుంబ కోరిక మేరకు ఢిల్లీలోనే ఆయన అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారని, వినయ్ సీతాపతి తన 'హాఫ్ లయన్ నరసింహారావు' పుస్తకంలో రాశారు. దీనిపై మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు స్పందించారు. మన్మోహన్ సింగ్ కూడా నరసింహారావు అంత్యక్రియలను ఢిల్లీలో నిర్వహించాలనుకున్నారని, అయితే పార్టీ నేతల ఒత్తిడి కారణంగా అతను ఏమీ చెప్పలేకపోయారని తెలిపారు. అంతిమంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చొరవతో, పివి నరసింహారావు అంత్యక్రియలను ఢిల్లీలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో పీవీ నరసింహారావుల స్మారకం నిర్మించాలనే చర్చ జరిగినా అది కూడా పూర్తి కాలేదు.

అలహాబాద్‌లో వీపీ అంత్యక్రియలు..!

1989 నుంచి 1990 వరకు భారత ప్రధానమంత్రిగా పనిచేసిన వీపీ సింగ్ 2008లో ఢిల్లీలో మరణించారు. ఢిల్లీలో వీపీ సింగ్‌కు అంత్యక్రియలు జరుగుతాయని చర్చ జరిగింది. కానీ చివరికి అతన్ని పార్థీవదేహాన్ని అలహాబాద్‌కు తీసుకెళ్లారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు మండూ రాజు అంత్యక్రియలు ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున నిర్వహించారని చెబుతారు. అంత్యక్రియలు ప్రభుత్వ



లాంఛనాలతో జరిగాయి, అయితే ప్రభుత్వం నుండి ఒక ప్రతినిధిని కేబినెట్ మంత్రి రూపంలో ఇక్కడికి పంపారు. ఆ సమయంలో, మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సుబోధ్కాంత్ సహాయ్ సింగ్ అంత్యక్రియలకు హాజరయ్యారు. అంత్యక్రియల తర్వాత వీపీ సింగ్ కోసం స్మారక చిహ్నం నిర్మించాలనే చర్చ కూడా జరిగింది. కానీ ఢిల్లీలో దానిని నిర్మించలేకపోయింది. 2023లో ఎంకే స్టాలిన్ ప్రభుత్వం తమిళనాడులో వీపీ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. వీపీ సింగ్‌ను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ తమకు గట్టి ప్రత్యర్థిగా భావించారు. 1989లో రాజీవ్ గాంధీకి వ్యతిరేకంగా వీపీ సింగ్ బారికేడ్ నిర్వహించారు.

సబర్మతీ ఒడ్డున మొరార్జీ దేశాయ్ ఆచారాలు

1977 నుండి 1979 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ 1995లో ముంబైలోని జస్లోక్ ఆసుపత్రిలో మరణించారు. మొరార్జీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు సబర్మతి ఒడ్డున ఆయన అంత్యక్రియలు జరిగాయి. మొరార్జీ అంత్యక్రియలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు హాజరయ్యారు. అంత్యక్రియల అనంతరం మొరార్జీ దేశాయ్ చితాభస్మాన్ని ఢిల్లీకి తరలించారు. ఆ సమయంలో ఆయన కోసం ప్రత్యేకంగా స్మారక చిహ్నం నిర్మించాలనే చర్చ జరిగింది. అయితే మొరార్జీ స్మారకాన్ని ఢిల్లీలో నిర్మించలేకపోయారు.

ఢిల్లీలో అంత్యక్రియలు జరిగిన ప్రధాన మంత్రులు

భారత దేశ మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, చంద్రశేఖర్, చౌదరి చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ, ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యక్రియలు ఢిల్లీలోనే జరిగాయి. వీరిలో నెహ్రూ, శాస్త్రి, ఇందిరా, చౌదరి చరణ్, చంద్రశేఖర్, రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ అంత్యక్రియలకు స్మారకానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఈ ప్రధానమంత్రులతో పాటు, సంజయ్ గాంధీ అంత్యక్రియలు కూడా రాజ్‌ఘాట్‌లో జరిగాయి. సంజయ్ లోక్‌సభ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. అదీ కాక మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కుమారుడు కావడం విశేషం.

మన్మోహన్ సింగ్ మెమోరియల్ కోసం స్థలం

ఇదిలావుంటే, తాజాగా డాక్టర్ మన్మోహన్ సింగ్ స్మారక స్థలం విషయంలో వివాదం రాజుకుంది. అయితే, ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టింది కేంద్ర ప్రభుత్వం. మన్మోహన్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఎక్కడ స్మారక స్థలాన్ని కేటాయిస్తామన్నది మూడు, నాలుగు రోజుల్లో నిర్ణయిస్తామని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు మన్మోహన్ కుటుంబసభ్యులకు .. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కేంద్రహోంశాఖ సమాచారం అందించింది. స్మారక స్థలం ఎంపిక చేయడానికి కాస్త సమయం పడుతుందని.. ఈలోగా కాంగ్రెస్ రాజకీయం చేయడం తగదంటున్నాయి కేంద్ర ప్రభుత్వ వర్గాలు. స్మారక స్థలం ఏర్పాటు చేయాలంటే ముందు ట్రస్ట్ ఏర్పాటు చేయాలని. ఆ ట్రస్ట్ పేరిటే స్థలాన్ని కేటాయించాల్సి ఉంటుందని తెలిపింది. అంత్యక్రియలు పూర్తయ్యాక మన్మోహన్ మెమోరియల్ కోసం స్థలాన్ని కేటాయిస్తామని కుటుంబసభ్యులకు, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు సమాచారం ఇచ్చామని ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. కేంద్ర మంత్రివర్గ సమావేశం ముగిసిన వెంటనే ఖర్గేకు కేంద్ర హోంమంత్రి బదులిచ్చారని వివరించింది. అంతకుముందు నిగమ్‌బోధ్ ఘాట్‌లో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయడంపై కాంగ్రెస్ పార్టీ అసంతృప్తి వ్యక్తం చేసింది. వీర్‌భూమి లేదా శక్తి స్థల్‌లో స్థలం కేటాయించాలని ఏఐసీసీ విజ్ఞప్తి చేసింది. అక్కడే మన్మోహన్ సమాధి నిర్మించాలని ప్రతిపాదించింది. తమ ప్రతిపాదనలను కేంద్రం పట్టించుకోవడం లేదంటూ ప్రియాంక గాంధీ అసహనం వ్యక్తం చేశారు.

# అశ్రునయనాల మధ్య సంస్కరణలకర్తకు తుది వీడ్కోలు.



ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. సైనిక లాంఛనాలతో మన్మోహన్ అంత్యక్రియలు జరిపారు. నిగంబోధ్ ఘాట్‌లో మన్మోహన్ భౌతికకాయానికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా నివాళులర్పించారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మన్మోహన్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. అశ్రునయనాల మధ్య సంస్కరణల యోధుడికి తుది వీడ్కోలు పలికారు అభిమానులు. నిగమ్‌బోధ్ ఘాట్‌కు మన్మోహన్ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి నివాళు లర్పించారు.అంతకుముందు ఏఐసీసీ ఆఫీస్‌లో మన్మోహన్‌కు ప్రజలు, కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఏఐసీసీ ఆఫీస్ నుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు మన్మోహన్ అంతిమయాత్ర కొనసాగింది. అంతిమయాత్ర వాహనంలోనే రాహుల్ గాంధీ నిగమ్‌బోధ్ ఘాట్‌కు వచ్చారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు మన్మోహన్ సింగ్‌కు ఘననివాళులర్పించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎంపీ మల్లురవి మన్మోహన్‌కు అంజలి ఘటించారు. ఏపీ కాంగ్రెస్ నేతలు పల్లంరాజు, కేవీపీ రామచంద్రరావు మన్మోహన్ భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు యావత్ దేశం అంతిమ వీడ్కోలు పలుకుతున్న సందర్భం ఇది. యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్ అనీ, మౌనముని అని ముద్రపడిన మన్మోహన్ చేసిన సేవలను ఆసేతుహిమాచలం గుర్తుచేసుకుంటోంది. 1991 నుంచి 2024 వరకు- దేశనిర్మాణంలో ఆయన పాత్రను నిన్నటితరం నెమరువేసుకుంటోంది. ఆయన సేవలను ఈ తరం తెలుసుకుంటోంది. మన్మోహన్ సింగ్ 1991లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టినా, 2004లో ప్రధానమంత్రిగా ప్రమాణం చేసినా, ఆయన జీవితంలో అన్నీ యాక్సిడెంట్లే. కానీ ఈ అనుకోని ఘటనలు, దేశానికి మేలు చేశాయి. మేలు చేయడమే కాదు, దేశాభివృద్ధికి బాటలు పరిచాయి.

మన్మోహన్ సింగ్ మౌనంగా ఉండే ఆర్థిక మేధావే అయినా, అంతే దీటుగా జవాబు ఇచ్చే మిస్టర్ పర్‌ఫెక్ట్ కూడా. ఆర్థికమంత్రిగా మన్మోహన్ ఫస్ట్ స్పీచ్ నుంచి, ప్రధానిగా చివరి స్పీచ్ వరకు మన్మోహన్‌లో ఇదే ధోరణి కనిపించింది. ఎలాంటి మాటలదాడి జరిగినా, ఎలాంటి విమర్శలు వచ్చినా ఎదుర్కోవడానికి తాను సిద్ధమంటూ 1991 బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మన్మోహన్ వ్యాఖ్యానించారు. చివరిగా 2014లో ప్రధాని పదవి నుంచి గుడ్‌బై చెప్పే సందర్భంలోనూ, ప్రెస్‌మీట్‌లో ఇలాగే మాట్లాడారు. తాను విలేకరుల సమావేశాలకు భయపడే ప్రధానమంత్రిని కానంటూ మన్మోహన్ సింగ్ నాటి ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలు, ఇప్పుడు జనం గుర్తుకు తెచ్చుకుంటున్నారు.

# జమ్మూకశ్మీర్‌లో భిన్నమైన పరిస్థితులు..

జమ్మూకశ్మీర్ లోయలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓ వైపు గుల్‌మార్గ్, సోన్‌మార్గ్, పహల్‌గామ్, గురెజ్, జోజిలా, సాధనా టాప్, మొఘల్ రోడ్, బందిపోరా, బారాముల్లా, కుప్వారా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మంచు కురుస్తోంది. శ్రీనగర్, గందర్బాల్, అనంత్‌నాగ్, కుల్గాం, షోపియాన్, పుల్వామా జిల్లాల్లోని మైదానాలు ఈ సీజన్‌లో మొదటి మంచు వర్షం కుర్సింది. మంచు కురుస్తున్న కారణంగా శ్రీనగర్-లేహ్ హైవే , మొఘల్ రోడ్డు మూసివేవేశారు. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో భూకంపం సంభవించింది. కశ్మీర్ డివిజన్‌లోని బారాముల్లాలో రాత్రి 9.06 గంటలకు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ఈ భూకంపం వలన కలిగిన నష్టం గురించి ఇంకా ఎటువంటి వార్త లేదు. మరోవైపు లోయలో భారీగా మంచు కురుస్తోండడంతో కుల్గామ్ రోడ్లన్నీ మంచుతో కప్పబడి ఉన్నాయి. జాతీయ రహదారి-44పై మంచు తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. దోడాలో మంచు కురుస్తున్న సమయంలో చుట్టూ మంచు పొరతో తెల్ల దుప్పటి కప్పుకున్నట్లు కనువిందు చేస్తోంది.కాశ్మీర్‌లోని చాలా ప్రాంతాల్లో మంచు కురుస్తోందికశ్మీర్‌లోని చాలా ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. శుక్రవారం లోయలో పశ్చిమ భంగం ప్రభావం కనిపించింది. దీని కారణంగా ఎత్తైన ప్రాంతాలలో మంచు కురుస్తోంది. పశ్చిమ భంగం కారణంగా జమ్మూ మైదానాల్లో వర్షాలు కురుస్తాయని.. చీనాబ్ లోయతో పాటు పీర్ పంజాల్ శ్రేణుల్లోని ఎత్తైన ప్రాంతాల్లో హిమపాతం కురుస్తుందని %×వీణ% తెలిపింది. పైప్‌లైన్‌లో ఘనీభవించిన నీరుకాశ్మీర్ అంతటా చలిగాలులు వీస్తున్నాయి. ఉష్ణోగ్రత తగ్గుదల కారణంగా పైప్‌లైన్‌లో నీరు స్తంభించిపోయింది. దాల్ సరస్సుతో సహా చాలా రిజర్వాయర్లు గడ్డకట్టడం ప్రారంభించాయి. గురువారం శ్రీనగర్‌లో కనిష్ట రాత్రి ఉష్ణోగ్రత మైనస్ 7.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. అంతకుముందు బుధవారం రాత్రి ఉష్ణోగ్రత మైనస్ ఏడు డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉంది. డిసెంబర్ 29వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. జనవరి 1వ తేదీ నుంచి 5 వ తేదీ వరకు కాశ్మీర్‌లోని ఏకాంత ప్రదేశాల్లో మంచు కురిసే అవకాశాలు ఉన్నాయి. సోమవారం నాటికి ఉష్ణోగ్రతలో కొంత మెరుగుదల ఉండవచ్చని ప్రకటించింది. ప్రస్తుతం కాశ్మీర్ లోయ డిసెంబర్ 21 నుంచి ప్రారంభమైన చిల్లా-ఎ-కలన్ 40 రోజుల పాటు కొనసాగుతుంది. ఈ సమయంలో విపరీతమైన చలి ఉంటుంది. అందులో భారీగా మంచు కురుస్తోంది. ఉష్ణోగ్రత గణనీయంగా పడిపోతుంది. చిల్లా-ఎ-కలన్ జనవరి 30న ముగుస్తుంది.

# డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాల్సిందే.




దేశ ఆర్థిక ప్రగతిని పట్టాలెక్కించిన మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మరణం పట్ల.. దేశం యావత్తూ ఘననివాళి అర్పిస్తోంది. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా.. ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపిన మన్మోహన్ సేవలను.. స్మరించుకుంటున్నారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోతారంటూ మన్మోహన్‌సింగ్‌ను కొనియాడుతున్నారు. ఈ క్రమంలోనే మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో మన్మోహన్‌సింగ్‌కు నివాళు లు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.మాజీ ప్రధాని పేరు చెబితేనే దేశంలో ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు గుర్తుకు వస్తాయని, దేశానికి ఆయన అందించిన సేవల వల్లే భారతరత్నకు అర్హుడని భావిస్తున్నానన్నారు మల్లు రవి. ఆర్థికవేత్తగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ప్రధానిగా ప్రపంచమంతా గౌరవించే వ్యక్తి అయిన ఆయనకు కచ్చితంగా భారతరత్న రావాలన్నారు.

ఇక ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించారు. పదేళ్లపాటు ప్రధానిగా, దేశ ఆర్థికమంత్రిగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా దేశానికి మన్మోహన్ సింగ్ ఎంతో కృషి చేశారని ఆప్ రాజ్యసభ సభ్యులు సంజయ్ సింగ్ అన్నారు. అతను ఖచ్చితంగా భారతరత్న అందుకోవడానికి అర్హుడన్నారు. మన్మోహన్ సింగ్‌తో కలిసి రాజ్యసభలో ఇన్నేళ్లు ఉండే అవకాశం నాకు దక్కింది. ఒక సంఘటన మర్చిపోలేనన్నారు. ఆయన సభలో మాట్లాడేందుకు లేచి నిలబడినప్పుడల్లా అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా అందరూ ఆయన మాటలను చాలా శ్రద్ధగా వినేవారు. ఈరోజు అతను మన మధ్య లేడు. ఆయనకు నా తరపున, పార్టీ తరపున నివాళులు అర్పిస్తున్నాను. అంటూ సంజయ్ సింగ్ ఎమోషనల్ అయ్యారు.

ఇక మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని గతంలో కాంగ్రెస్ నాయకురాలు అల్కా లాంబా చెప్పడం గమనార్హం. పార్టీ సమావేశంలో కూడా ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకురావడం జరిగింది.

# సినిమా



## ఇలాంటి వాళ్లను ఏం చేయాలి?



గతేడాది రవితేజ నటించిన టైగర్ నాగేశ్వరరావు చిత్రంతో సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించింది రేణూ దేశాయ్. అంతకు ముందు చాలా ఏళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్నా ఆమె ఇందులో కీలక పాత్ర పోషించింది. తన పాత్రకు కూడా మంచి ప్రశంసలు వచ్చాయి. దీంతో రేణు మళ్లీ సినిమాల్లో బిజీ అవుతుందనుకున్నారు. కానీ అదేమీ జరగలేదు. టైగర్ నాగేశ్వర రావు విడుదలై కూడా ఏడాది గడిచింది. ఇప్పటివరకు ఏ కొత్త సినిమాను అనౌన్స్ చేయలేదీ అందాల తార. సినిమాల విషయం పక్కనపెడితే రేణూ దేశాయ్ సామాజిక సేవా కార్యక్రమాలతో బిజి బిజీగా ఉంటోంది. అనాథ పిల్లలు, పర్యావరణం, మూగ జీవాల సంరక్షణ కోసం తన వంతు కృషి చేస్తుంటుంది. అలాగే తన ఫాలోవర్స్‌ని కూడా ఈ మంచి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సోషల్ మీడియా వేదికగా కోరుతూ ఉంటుంది. కాగా జంతు ప్రేమికురాలైన రేణూ దేశాయ్ క్యాట్స్, డాగ్స్ కోసం ప్రత్యేకంగా షెల్టర్ హెూమ్‌ను కూడా ఏర్పాటు చేసింది. వాటికోసం తన కూతురు ఆద్య పేరు మీదగా ఒక ఎన్‌జీవోను కూడా స్థాపించింది. అలా మూగ జీవాలను కూడా సొంత మనుషుల్లా చూసుకునే రేణూ దేశాయ్ కు ఒక వ్యక్తి చేసిన పని తో చిర్రెత్తుకొచ్చింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. సోషల్ మీడియాలో వైరల్ గా మారిన ఓ వీడియోను ఇన్ స్టా గ్రామ్ స్టోరీస్ లో షేర్ చేసింది రేణూ దేశాయ్. అందులో ఒక వ్యక్తి ఒక చిన్న కుక్క పిల్లను కాలితో తన్నుతో కనిపించాడు. దీనిని గమనించిన కుక్క పిల్ల తల్లి వేగంగా పరుగెత్తుకుంటూ వచ్చి తన బిడ్డను రక్షించుకుంది. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రేణు.. ఇలాంటి వాళ్లను ఏం చేయాలి ఫ్రెండ్స్? అంటూ క్యాప్షన్ పెట్టి ప్రశ్నించింది.



# బ్రేక్ ఫాస్ట్ స్కిప్ చేస్తున్నారా..



ఉదయం ఆలస్యంగా నిద్రలేవడం, ఇప్పుడున్న చలికి ఆకలి వేయడం లేదనీ బ్రేక్ ఫాస్ట్ చేయడం మానేస్తుంటాం.. అప్పుడప్పుడు అల్పారం తినడం మానేస్తే ఏమో కానీ.. కొంతకాలం ఇలాగే కంటిన్యూ అయితే మాత్రం మీ ఆరోగ్యం దెబ్బతింటుంది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే శరీరానికి తగిన పోషకాలు సరిగ్గా అందవు అని అంటున్నారు. పైగా టిఫిన్ చేయకుండానే ఇంటి పనులు చేసుకోవడం, ఆఫీసుకు వెళ్లడం వంటివి తరచుగా కొనసాగితే.. కోపం, చికాకు వంటివి పెరుగుతాయనీ చెబుతున్నారు. అంతేకాదు రక్తంలో షుగర్ లెవెల్స్ పడిపోవడంవల్ల మెదడు కణాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీంతో ఏకాగ్రతను కోల్పోతారని, చేసే పనిలో ప్రొడక్టివిటీ తగ్గుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోజు బ్రేక్ ఫాస్ట్ స్కిప్ చేయడం దీర్ఘ కాలం పాటు కొనసాగితే నిద్రలేమి, మైగ్రేన్ వంటి సమస్యలు కూడా స్టార్ట్ అవుతాయని న్యూరాలజీ అండ్ వెల్నెస్ సెంటర్ ఆఫ్ అమెరికా పరిశోధకులు అంటున్నారు. దీంతో బ్రెయిన్ యాక్టివిటీ లో ప్రతికూల మార్పులు వస్తాయి. ఫలితంగా జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత లోపించడం, మానసిక ఆందోళన వంటి ప్రాబ్లమ్స్ తలెత్తుతాయి. అందుకే తగిన పోషకలతో కూడిన బ్రేక్ ఫాస్ట్ చేయడం, క్వాలిటీ స్లీప్ ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు.

మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ చేయకపోవడం వల్ల జీర్ణ సమస్యల రిస్క్ పెరుగుతుంది. ఉదయం ఆహారం తినకపోవడం వల్ల గ్యాస్ ఫామ్ అవుతుంది. తరచుగా కడుపు నొప్పి, పొట్ట ఉబ్బరం, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు తలెత్తవచ్చు. పేగు కదలికల్లో అవాంతరాలు ఏర్పడతాయి. ఈ సమస్యలకు చెక్ పెట్టాలంటే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఫైబర్ కంటెంట్ ఉన్న ఆహారాలను తప్పక తినాలని సూచిస్తున్నారు.

## ఈ చాయ్ ధర రూ.1 లక్షకుపైనే.. ఈ టీ కప్పు రహస్యం ఏంటి.



భారతదేశంలో టీకి భిన్నమైన క్రేజ్ ఉంది. రోజువారీ జీవితంలో టీ అనేది తప్పనిసరిగ్గా మారింది. టీ లేనిది రోజు గడపని వారు ఎందరో ఉన్నారు. అయితే ఒక కప్పు టీకి ఎంత చెల్లించాలి? భారతదేశంలో టీ తాగుతుంటే టీకి సాధారణ ఛార్జీ రూ. 10, రూ. 20. అదే మీరు ఫైవ్ స్టార్ హెూటల్‌లో తాగాలనుకుంటే కాస్త ఖరీదు ఎక్కువగానే ఉంటుంది. అది కూడా రూ. 500-600. కాగా, ఇండియన్ కేఫ్‌లో కప్పు టీ ధర లక్ష రూపాయలు. సోషల్ మీడియాలో కూడా ఈ టీకి క్రేజ్ పెరుగుతూనే ఉంది. ఈ కేఫ్ పేరు బోహెూ కేఫ్. దీని యజమాని సుచేతా శర్మ. %ూజుణ% 5000 అంటే మన కరెన్సీలో సుమారు 1.14 లక్షలన్నమాట. ఈ టీ 24 క్యారెట్ల బంగారంతో తయారు చేసి, స్వచ్ఛమైన వెండి కప్పులో సర్వ్ చేస్తారు. టీ తాగాక కస్టమర్లు ఈ కప్పును తమ వద్ద ఉంచుకోవచ్చట. ఇదే కాదు ఇక్కడి మెనులోని ఇతర ప్రీమియం ఐటెమ్‌లలో గోల్డ్ సావనీర్ కాఫీ, గోల్డ్ డస్టెడ్ క్రోసెంట్స్, గోల్డ్ డ్రింక్స్, గోల్డ్ ఐస్ క్రీం వంటి వెరైటీ డ్రింక్స్ కూడా ఉన్నాయి. ఈ టీని వెండి కప్పులో పోసి, 24 క్యారట్ల గోల్డ్ రేకుతో అలంకరిస్తారు. ఈ కేఫ్‌కు యజమాని ఒక భారతీయ సంతతికి చెందిన వ్యక్తి కావడం విశేషం. అంతేకాకుండా ఈ మెనులోని ఇతర ప్రీమియం ఐటెమ్‌లలో గోల్డ్ సావనీర్ కాఫీ, గోల్డ్ డస్టెడ్ క్రోసెంట్స్, గోల్డ్ డ్రింక్స్ మరియు గోల్డ్ ఐస్ క్రీం కూడా ఉన్నాయి అని ఖలీజ్ టైమ్స్ నివేదించింది.


లగ్జరీని ఇష్టపడే వారి కోసం డిఫరెంట్‌గా క్రియేట్ చేయాలనుకున్నాం" అని సుచేతా శర్మ తెలిపారు. వారి 'రాయల్ మెనూ'లోని ఇతర ఆఫర్‌లలో గోల్డ్ సావనీర్ కాఫీ, వెండి పాత్రలో అందిస్తున్నాం. కస్టమర్లు ఇంటికి కూడా తీసుకెళ్లవచ్చు. దీని ధర %ూజుణ% 5000 (సుమారు %×చీ=% 1.14 లక్షలు). ఈ టీపైనా బంగారం పొడి చల్లుతారు. చివర్లో ఈ కప్పులు, పళ్లేలను వినియోగదారులు తీసుకెళ్లిపోవచ్చు. ఈ రాయల్ మెనూలో 'గోల్డ్ సావరిన్ కాఫీ' కూడా ఉంది. దీని ధర 4,761 దిర్హామ్‌లు (రూ.1,09 లక్షలు). దీన్ని కూడా వెండి కప్పుల్లో ఇస్తారు. ఆ కప్పులను కూడా ఇంటికి తీసుకెళ్లవచ్చు. ఇవి కాకుండా బంగారం ఐస్‌క్రీమ్‌లు, డ్రింకులు కూడా లభిస్తాయి. 'విలాసాలు కోరుకునే వారికి ఏదైనా అసాధారణమైనది చేయాలనుకున్నాం. అందుకే వీటిని అందిస్తున్నాం' అని సుచేత శర్మ చెప్పారు.

## ప్రపంచకప్ సెమీఫైనల్ సందర్భంగా మన్మోహన్ సింగ్ ఏం చేశారో తెలుసా?



డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక శాస్త్రంలో నేర్పరి మాత్రమే కాకుండా క్రికెట్‌కు తన ప్రేమను చాటుకున్న గొప్ప నాయకుడు. 2011 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో భారత్-పాక్ మ్యాచ్ సందర్భంగా ఆయన చేసిన క్రికెట్ వ్యవహారం ఇప్పటికీ చర్చనీయాంశంగా నిలిచింది. 2008 ముంబై దాడుల తరువాత భారత్-పాక్ మధ్య క్రికెట్ సంబంధాలు అవరోధాలను ఎదుర్కొన్నాయి. ఈ సందర్భంలో, మన్మోహన్ సింగ్ తన క్రీడా ప్రేమను చాటుకున్నారు. 2011 మార్చి 30న, మొహాలీలో జరిగిన సెమీఫైనల్‌కు పాకిస్థాన్ ప్రధాని యూసఫ్ రజా గిలానీని ఆహ్వానించి, మ్యాచ్‌ను కలిసి వీక్షించారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్ల ఆటగాళ్లను ఉద్దేశించి ప్రసంగించిన ఈ నేతలు తమ ఆప్యాయతను ప్రదర్శించారు. భారత్ 29 పరుగుల తేడాతో విజయం సాధించగా, సచిన్ టెండూల్కర్ 85 పరుగులతో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును గెలుచుకున్నారు. ఈ అపూర్వమైన దృశ్యాలు క్రికెట్‌ను కేవలం ఆటగానే కాకుండా రెండు దేశల మధ్య మంచి సంబంధాలకు సాధనంగా నిలిపాయి. మన్మోహన్ సింగ్ చూపిన క్రికెట్ ప్రేమ భారత క్రికెట్ అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.

## ఎలాగూ పాయె! కనీసం దానికైనా వస్తాడంటారా మాస్టరూ?




ఇటీవల భారత స్టార్ బౌలర్ మహ్మద్ షమీని చూడని అభిమానులు, అతని గాయం నుంచి కోలుకొని మళ్లీ మైదానంలో అడుగుపెడతాడా అనే ఉత్కంఠలో ఉన్నారు. వన్డేల్లో అద్భుత ప్రదర్శన చేసిన షమీ, ప్రపంచకప్ తర్వాత గాయంతో ఆటకు దూరమయ్యాడు. ఆ గాయం నుంచి కోలుకుని %చీజూ%లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. దేశవాళీ టోర్నమెంట్లలో నిలకడైన ప్రదర్శనతో తన ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. కానీ అతను పూర్తి స్థాయిలో గాయం నుండి కోలుకోపోవడంతో ఆస్ట్రేలియాతో తో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి దూరమయ్యాడు. దీంతో క్రికెట్ అభిమానులు మరింత నిరాశ చెందారు. అయితే వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి షమీ పూర్తి స్థాయిలో ఫిట్‌గా ఉంటాడా అనే ప్రశ్నకు ఇంకా స్పష్టత లేదు. షమీ ప్రస్తుతం తన గాయానికి తగిన శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్నప్పటికీ, జాతీయ జట్టులోకి తిరిగి రావడానికి సాధన చేస్తూనే ఉన్నాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..